ప్రచురణార్థమైన

**భారతదేశ సర్వోన్నత న్యాయస్థానము**

**సివిల్ అప్పిలేట్ అధికార పరిధి**

**సివిల్ అప్పీల్ నెం. 9569-70/2019**

సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీస్ టాక్స్ కమీషనర్, కాన్పూర్ ---అప్పీలుదారు (లు)

Versus

M/s A.R పాలిమర్స్ ప్రైవేట్ లిమిటెడ్. మొదలగునవి. ---ప్రతివాది(లు)

**తీర్పు**

**కృష్ణ మురారి, న్యాయమూర్తి.**

అప్పీల్ నెం.E/70445/2017 మరియు E/70618/2017 లో ఉత్తర్వు నెం.A/70266-20267/2019 -EX (DB) ద్వారా ప్రతివాది అభ్యర్ధన ను అనుమతి స్తూ CESTAT, అలహాబాద్ ఆమోదించిన 09.01.2019 నాటి తుది తీర్పు మరియు ఉత్తర్వుకు వ్యతిరేకంగా ప్రస్తుత అప్పీళ్లు నిర్దేశించబడినాయి.

**వాస్తవాలు :**

2. క్లుప్తంగా, ఈ అప్పీళ్ల ప్రయోజనానికి సంబంధించిన వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

I. మొదటి ప్రతివాది అయినటువంటి M/s AR పాలిమర్స్ ప్రైవేట్. Ltd. అనేది పాదరక్షల తయారీలో నిమగ్నమైన ఒక తయారీదారు మరియు వాటి ఉపయోగం కోసం రక్షణ/పారామిలిటరీ బలగాలకు పెద్దమొత్తంలో విక్రయిస్తుంది.

II. రిటైల్‌లో విక్రయించే పాదరక్షలకు మాత్రమే పరిమితమైన సెంట్రల్ ఎక్సైజ్ చట్టం, 1944లోని సెక్షన్ 4(A) మరియు 17/03/12 నాటి ప్రకటన నెం. 12/2012-CE క్రింద ప్రతివా దులు ప్రయోజనాలను పొందుతున్నట్లు DGCEIకి సమాచారం అందింది. రూ.500/- లోపు పాదరక్షల రిటైల్ అమ్మకం కోసం సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని పూర్తిగా మినహాయిస్తున్నట్లు మరియు పాదరక్షల ధర రూ. 501/- నుండి రూ. 1000/- ల మధ్య ఉన్నప్పుడు సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీని 6%కి పరిమితం చేస్తుందని ఈ నోటిఫికేషన్ పేర్కొంది.

III. పైన పేర్కొన్న సమాచారం ఆధారంగా DGCEI అధికారుల బృందం ప్రతివాది యొక్క ఫ్యాక్టరీ ప్రాంగణాన్ని సందర్శించి , అక్కడ ప్రతివాదులు పార్టీల మధ్య కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పాదరక్షలను తయారు చేస్తున్నట్లు మరియు పాదరక్షల అమ్మకం మరియు కొనుగోలు ధర ఒప్పందం ప్రకారం నిర్ణయించబడ్డాయని కనుగొనబడింది. పైన పేర్కొన్న నోటిఫికేషన్ మరియు చట్టంలోని సెక్షన్ 4(A) ప్రయోజనాలను పొందేందుకు మాత్రమే ప్రతివాది పేర్కొన్న బూట్ల ఇన్‌సోల్‌పై MRP స్టిక్కర్‌లను ప్రింట్ చేసి జతచేస్తున్నట్లు చేస్తున్నట్లుగా కూడా కనుగొనబడింది.

IV. సెంట్రల్ ఎక్సైజ్, కస్టమ్స్ & సర్వీస్ టాక్స్ కమిషనర్‌కు కారణం చూపవలసిందిగా 05.02.2016న ప్రతివాదికి డిమాండ్-షోకాజ్ నోటీసు జారీ చేయబడింది.

V. తదనంతరం, పైన పేర్కొన్న నోటిఫికేషన్ యొక్క ప్రయోజనం ప్రతివాది విక్రయిం చిన పాదరక్షలకు వర్తించదని ప్రతివాదికి వ్యతిరేకంగా ఒక ఉత్తర్వును ఆమోది స్తూ మరియు అందువల్ల ప్రతివాది ఇప్పటికే చెల్లించిన పన్ను మరియు చెల్లించాల్సిన పన్ను మధ్య గల వ్యత్యాస మొత్తాన్ని చెల్లించాలని ఆదేశిస్తూ 13.02.2017 నాడు న్యాయనిర్ణేత అధికారం ఒక ఉత్తరువును జారీ చేసింది . ప్రతివాద సంస్థ డైరెక్టర్ పై కూడా ఒక జరిమానా విధించారు.

VI. పైన పేర్కొన్న ఉత్తర్వుతో వ్యధితుడైన ప్రతివాది CESTATలో అప్పీల్‌ను దాఖలు చేశారు మరియు 09.01.2019 నాటి ఆక్షేపిత ఉత్తర్వు ప్రకారం, CESTAT, పైన పేర్కొన్న నోటిఫికేషన్ యొక్క ప్రయోజనం ప్రస్తుత ప్రతివాదికి వర్తిస్తుందని నిర్ధారిస్తూ న్యాయనిర్ణేత అధికారం యొక్క తీర్పును రద్దు చేసింది. దీనికి వ్యతిరేకంగా ఇక్కడ అప్పీలుదారు ప్రస్తుత అప్పీల్‌ను దాఖలు చేశారు.

## విశ్లేషణ

3. అప్పీలుదారు తరపున హాజ రైన న్యాయవాదు ల వాదనలను మేము చాలా వివరంగా విన్నాము. అయితే, ప్రతివాదికి అనేక అవకాశాలు కల్పించబడినప్పటికీ , ప్రతివాది తరపు

న్యాయవాదికి నోటీసును అందజేసినప్పటికీ , ఈ విషయం అనేకసార్లు పిలువబడినప్పటికీ , ఎవరూ ఈ కోర్టు ముందు హాజరు కాలేదని మేము పేర్కొంటున్నాము.

4. చట్టంలోని సెక్షన్ 4(A) కింద పన్ను మదింపు తక్కువగా ఉన్నందున ప్రతివాది , దాని ప్రకారం లబ్ధి కోరుతున్నారు, అయితే, చట్టంలోని సెక్షన్ (4) కింద మదింపు ఎక్కువగా ఉన్నందున, అప్పీలుదారు దాని క్రింద చేయవలసిన మదింపు కోసం క్లెయిమ్ చేస్తున్నాడు . కాబట్టి ఈ అప్పీల్ ప్రాథమికంగా చట్టంలోని సెక్షన్ 4(A) యొక్క వివరణపై ఆధారపడి ఉంటుంది .

5. ఈ రోజు మన ముందున్న ఒకే ఒక్క ప్రశ్న , ప్రతివాది విక్రయించే వస్తువులు సెంట్రల్ ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ 4(A) కింద పేర్కొన్న నోటిఫికేషన్ పరిధిలో పన్ను ప్రయోజనాలను పొందేందుకు అర్హత కలిగి ఉన్నాయా?

6. జయంతి ఫుడ్ ప్రాసెసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ v. కమీషనర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్, రాజస్థాన్[1] , ఈ కోర్టు, ఇదే అంశంపై నిర్ణయం తీసుకుంటూ , సెంట్రల్ ఎక్సైజ్ చట్టంలోని సెక్షన్ 4(A) మదింపు కింద వస్తువులను చేర్చాలంటే , అది ఐదు అంశాలకు లోబడి ఉండాలి. తీర్పు యొక్క సంబంధిత పేరా ఇక్కడ పొందుపరచబడుతోంది:

"....పునరావృతానికి అయ్యే ఖర్చుతో కూడా , చట్టంలోని సెక్షన్లు 4-A(1) మరియు ( 2) లో వస్తువులను చేర్చడానికి ఈ క్రింది అంశాలు కారణమవుతాయి:

(i) వస్తువులు ఎక్సైజ్ చేయదగిన వస్తువులు అయి ఉండాలి;

(ii) అవి ప్యాకేజీలో విక్రయించబడే విధంగా ఉండాలి;

**(iii) ఎస్. డబ్ల్యూ. ఎం చట్టము లేదా దాని కింద రూపొందించిన నియమాలు లేదా ఏదైనా ఇతర చట్టము లో ప్యాకేజీపై వాటి రిటైల్ ధరకు సంబంధించి అటువంటి వస్తువుల ధరను ప్రకటించాల్సిన అవసరం ఉండాలి.**

(iv) కేంద్ర ప్రభుత్వం అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా అటువంటి వస్తువులను తప్పనిసరిగా పేర్కొనాలి;

(v) అటువంటి వస్తువుల మూల్యాంకనం ప్యాకేజీలపై ప్రకటించబడిన రిటైల్ విక్రయ ధర ప్రకారం తగ్గింపు మొత్తం ఉంటుంది. ఈ అంశాలన్నీ ఏదైనా వస్తువులకు వర్తింపజేస్తే , ఆ వస్తువు యొక్క మదింపు మరియు విధిని అంచనా వేయడం మాత్రమే చట్టంలోని సెక్షన్ 4-A కింద ఉంటుంది.

7. చట్టంలోని సెక్షన్ 4(A)ని పైన పేర్కొన్న తీర్పు పూర్తిగా పరిశీలిస్తే మరియు సెంట్రల్ ఎక్సైజ్ చట్టం కింద వస్తువుల యొక్క MRP ఆధారిత మదింపుని ఆకర్షించడానికి, వస్తువులను సెక్షన్ 4 కింద తెలియజేయాలి మరియు అటువంటి వస్తువులు తప్పనిసరిగా ప్రస్తుతం రద్దు చేయబడి మరియు లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) రూల్స్ , 2011 ద్వారా భర్తీ చేయబడిన తూనికలు మరియు కొలతల ప్రమాణాల (ప్యాకేజ్డ్ కమోడిటీస్) రూల్స్, 1977 పరిధిలోకి రావాలి.

8. ప్రస్తుతం కేసులో , ప్రతివాది సంతకం చేసిన ఒప్పంద నిబంధనల ప్రకారం పారామిలటరీ మరియు మిలిటరీతో విక్రయాన్ని కుదుర్చుకున్నాడు . గెజిట్ లోని అధికారిక నోటిఫికేషన్ ద్వారా చట్టంలోని సెక్షన్ 4(A) కింద ఆక్షేపిత విక్రయ వస్తువులు తెలియజేయబడినప్పటికీ , సంస్థాగత వినియోగదారులకు విక్రయించడాన్ని దాని పరిధి నుండి మినహాయి స్తున్న లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్)రూల్స్2011, లోని రూల్ 3(బి) మాకు అత్యంత సంబంధితమైనది, .

9. ఈ సందర్భంలో కొనుగోలుదారులు సైనిక మరియు పారామిలిటరీ సంస్థలు, వారిద్దరూ ప్రతివాది నుండి వస్తువులను పెద్దమొత్తంలో కొనుగోలు చేసి , ఆపై వారి ఉద్యోగులకు పంపిణీ చేస్తారు. ఈ మొత్తం ప్రక్రియలో వస్తువుల అమ్మకం నుండి వస్తువులను వాస్తవానికి ఉపయోగిస్తున్న తుది వినియోగదారుడి వరకు, కొనుగోలుదారు సైనిక మరియు పారామిలిటరీ సంస్థలు పారిశ్రామిక వినియోగదారులుగా మారతాయి, ఎందుకంటే అవి తుది వినియోగదారు మరియు అసలు కొనుగోలుదారు మధ్య మధ్యవర్తిగా పనిచేస్తాయి.

10. కొనుగోలుదారుల కారణంగా , వారు సంస్థాగత వినియోగదారులు అయినందున , లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) రూల్స్ , 2011 నుండి మినహాయింపు పొందారు మరియు చట్టంలోని సెక్షన్ 4(A) పైన పేర్కొన్న నియమాల వర్తింపును తప్పనిసరి చేస్తున్నందున , లావాదేవీ స్వయంచాలకంగా చట్టంలోని సెక్షన్ 4(A) కింద ఆశ్రయం పొందేందుకు అనర్హమవుతుంది.

11. ఆ తరువాత , లీగల్ మెట్రాలజీ (ప్యాకేజ్డ్ కమోడిటీస్) రూల్స్ , 2011లోని సెక్షన్ 3(బి) ప్రస్తుత కొనుగోలుదారుకు వర్తించదని మేము భావించినప్పటికీ , ఈ విక్రయం ఇప్పటికీ జయంతి ఫుడ్స్ తీర్పు లోని నిర్దేశం (iii) పరీక్షలో విఫలమవుతుంది.

12. వస్తువుల అమ్మకం చట్టములోని సెక్షన్ 4 (ఎ) కింద ఆశ్రయం పొందడానికి మరియు జయంతి తీర్పులో నియమం (iii) పరీక్షలో ఉత్తీర్ణత సాధించడానికి, లీగల్ మెట్రాలజీ చట్టం, 2009 లేదా దాని కింద రూపొందించిన నిబంధనలలో ప్యాకేజీపై వాటి రిటైల్ ధరకు సంబంధించినటువంటి వస్తువుల ధరను ప్రకటించాల్సిన అవసరం ఉండాలి. దాని కింద. సరళంగా చెప్పాలంటే , వస్తువుల విక్రయం కోసం చట్టంలోని సెక్షన్ 4(A) కింద మదింపు ప్రయోజనాలను పొందడానికి , అది తప్పనిసరిగా రిటైల్ విక్రయం అయి ఉండాలి మరియు చట్టం యొక్క ఆదేశం ప్రకారం రిటైల్ విక్రయంగా పరిగణించబడే విక్రయానికి సంబంధించిన వస్తువులపై రిటైల్ ధరను తప్పనిసరిగా అతికించమని విక్రేతను ఆదేశించాలి.

13. కేవలం ఒక వస్తువుపై ఎంఆర్పి అతికించడం అనేది చట్టము సెక్షన్ 4 (ఎ) కింద ప్రయోజనాలను పొందటానికి అర్హత పొందదని మరియు అటువంటి ఎంఆర్పి అతికించడానికి "అవసరం" అనేది ఖచ్చితంగా ఉండాలి అని కూడా దీని అర్థం. అందువల్ల, వస్తువులలో ఎంఆర్పీ అతికించినప్పటికీ, ఆ విధంగా అతికించడం చట్టం ద్వారా తప్పనిసరి చేయబడిందా లేదా అనేది చూడాలి.

14. విక్రయించిన వస్తువులపై ఎంఆర్పీని అతికించాలనే తప్పనిసరి చట్టాన్ని స్వయంచాలకంగా తొలగించే సెక్షన్ 3 (బి) ద్వారా మంజూరు చేయబడిన మినహాయింపు కాకుండా, ఆ అమ్మకాన్ని ఇప్పటికీ రిటైల్ అమ్మకంగా పరిగణించలేము, ఎందుకంటే వస్తువుల అమ్మకం అనేది తప్పనిసరిగా వినియోగదారునికి చేయాలి.

15. జయంతి ఫుడ్స్ తీర్పు స్పష్టం చేసినట్లుగా, వినియోగదారుడు ఉత్పత్తి యొక్క తుది వినియోగదారు, మధ్యవర్తి కాదు.అయితే ప్రస్తుత సందర్భంలో, పైన చర్చించినట్లుగా, కొనుగోలుదారు సంస్థలు మధ్యవర్తులు, వారు పేర్కొనబడిన వస్తువులను కొనుగోలు చేసిన తరువాత, దానిని తుది వినియోగదారునికి పంపిణీ చేస్తారు.

16. అటువంటి పరిస్థితిలో , కొనుగోలుదారు సంస్థ వినియోగదారుని కాదని భావించినట్లయితే , చట్టము ప్రకారం అమ్మకాన్ని కూడా రిటైల్ అమ్మకంగా పరిగణించలేము. అంతేకాకుండా, ఆరోపణ చేయబడిన విక్రయం రిటైల్ విక్రయం కానందున చట్టం ప్రకారం, విక్రయించిన వస్తువులపై MRPని అతికించడానికి ఇక్కడ ప్రతివాదిపై తప్పనిసరి చట్టం యొక్క ఆదేశం లేదు , అందువల్ల చట్టం యొక్క సెక్షన్ 4(A) కింద పేర్కొన్న ఆరోపిత లావాదేవీ ప్రయోజనం పొందదు .

17. మళ్ళీ, పునరావృతం కోసం , కేవలం MRP అతికించడం వలన చట్టంలోని సెక్షన్ 4(A) కింద ఆశ్రయం పొందేందుకు వస్తువులకు అర్హత లేదని మరియు ఆ విధంగా అతికించటం తో పాటుగా అవసరమైన దాని MRPని అతికించమని విక్రయదారున్నీ ఆదేశించే చట్టం అవసరం అని స్పష్టం చేయడం ముఖ్యం అని మేము గుర్తించాము.

18. అంతే కాకుండా , ట్రిబ్యునల్ ఆక్షేపిత తీర్పును ఆమోదించడానికి తన పరిశీలనలో, ప్రశ్నార్థకమైన వస్తువులు గెజిట్ ద్వారా తెలియజేయబడిందా లేదా అనే విషయాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకుందని మరియు జయంతి ఫుడ్స్ తీర్పు నిర్దేశించిన ఇతర నాలుగు సంబంధిత షరతులను పరిగణనలోకి తీసుకోలేదని గమనించడం ముఖ్యం. ఇతర సంబంధిత సమర్పణలను పరిగణనలోకి తీసుకోకపోవడం ద్వారా , ట్రిబ్యునల్ చట్టంలో తీవ్ర తప్పిదం చేసిందని , అందువల్ల ఆక్షేపించబడిన తీర్పును పక్కన పెట్టే అవకాశం ఉందని మా అభిప్రాయం.

19. పైన పేర్కొన్న వాస్తవాలు మరియు చర్చల దృష్ట్యా, CESTAT, 09.01.2019 నాటి ఆక్షేపిత తీర్పును ఆమోదించడం ద్వారా చట్టంలో పొరపాటుకు పాల్పడింది మరియు ప్రతివాది బాధ్యతను కలిగి ఉన్నందున సంబంధిత పన్ను అధికార సంస్థకు అవకలన మొత్తాన్ని చెల్లించ వలసినది గా ఆదేశించబడినాడు.

20. ఈ అప్పీల్లు, తదనుగుణంగా, అనుమతించబడినాయి. అయితే, వాస్తవాలు మరియు పరిస్థితులలో , మేము ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తరువు చేయలేదు.

..............., న్యాయమూర్తి.

(కృష్ణ మురారి)

..............., న్యాయమూర్తి.

(సుధాన్షు ధులియా)

న్యూఢిల్లీ;

21 మార్చి, 2023